గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

- అర్హులందరికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేస్తాం
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సింహాద్రిపురం : మహాత్మ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా రాష్ట్రంలో వైఎస్ జగనన్న పాలన కొనసాగుతోందని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిపాలెం భూనిర్వాసితులు కొంతమంది తమ కు సాంకేతిక కారణాలవల్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తించలేదని ఆయన దృష్టికి తెచ్చారు. దీనికి ఆయ న స్పందించి వెంటనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అ డిగి తెలుసుకుంటూ.. ఇంకా ఏవైనా సమస్యలు ఉ న్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రేషన్‌కార్డుల్లో పాత హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లను మళ్లీ వలంటీర్లు కొత్తగా రీ మ్యాపింగ్ చేసి ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని తొలగించి అర్హత ఉన్న వారికి రేషన్ కార్డుతోపాటు సంక్షేమ పథకాలు వర్తించేలా చూడాలన్నారు. గ్రామానికి చెందిన ఓబులేసు అనే వ్యక్తి ఏడాది క్రితం కూలీ పనులకు వెళ్లి కిందపడి వెన్నముక దెబ్బతిని నడవలేక మంచానికి పరిమితమయ్యారని.. ఆయనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయించాలని ఎంపీకి విన్నవించారు. అలాగే ఇళ్లు కట్టుకున్నా బిల్లు పడలేదని కొంతమంది ఆయ న దృష్టికి తేగా.. ఎంపీ వెంటనే కలెక్టర్‌కు ఫోన్ చేసి బిల్లులు మంజూరయ్యేలా చూడా లన్నారు. గ్రా మంలోని ముస్లిం సోదరులు మసీదు కట్టించాలని కోరగా.. ఎంపీ సానుకూలంగా స్పందించారు. అ నంతరం మండల పరిధిలోని పైడిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఉద్యాన శాఖ రాష్ట్ర డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, మండల రైతు సలహా మండలి చైర్మన్ అరవిందనాథరెడ్డి, వైఎస్సా ర్‌సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, శివారెడ్డి, భాస్క ర్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు, ఆర్డీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

మండలంలోని పైడిపాలెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొంటారని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

పథకాల అమలు జగనన్నతోనే సాధ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి


పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే జగనన్నతోనే సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి దొమ్మరనంద్యాల గ్రామంలోని సచివాలయా-1 ఏరియాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి కోసం విద్యా దీవెన, విద్యా వసతి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, మండల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, ధన్నవాడ మహేశ్వరరెడ్డి, హాజీహాషా, సుబ్బిరెడ్డి, నరసింహ్మారెడ్డి, రామాంజనేయయాదవ్‌లు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పట్టణ ఆరోగ్యకేంద్రం అధికారులు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మైలవరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన పెన్షన్ల వారోత్సవంలో లబ్ధిదారులకు నూతన పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో అవ్వ, తాతలకు ఇచ్చిన హామీ మేరకు రూ.250 పెంచి రూ.2,750 పింఛన్ అందజేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది మరో రూ.250 పెంచి రూ.3 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. జడ్పీటీసీ మహాలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు బి. రామయ్య, ఎంపీటీసీ కుమార్‌స్వామి మార్కెట్‌యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, వైస్ చైర్మన్ చాపాల సుబ్బరాయుడు, తహసీల్దార్ తిరుపతయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా పౌర్ణమి మహోత్సవ వేడుకలు


ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

సింహాద్రిపురం : మండల పరిధి గురిజాల గ్రామంలోని శ్రీఅవధూత అప్పస్వామి ఆలయంలో పౌర్ణమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పస్వామి, మహాలక్ష్మి అమ్మవార్లకు, సీతారాములకు పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కక్షలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

చక్రాయపేట : ప్రజలు కక్షలు పెంచుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని ఆర్కే వ్యాలీ సీఐ గోవిందరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి మండలంలోని కుమార్లకాల్వ గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళాజాత బృందంచే నేరాలపై అవగాహణకు డేగ అను నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేన్సర్‌పై ప్రజలకు అవగాహన

పులివెందుల రూరల్ : పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం మహిళలకు, గర్భవతులకు కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వాసుపత్రులలో మహిళలకు క్యాన్సర్‌పై అవ గాహన కల్పిస్తున్నామని గైనకాలజిస్ట్ లక్ష్మీప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు వచ్చే బ్రెస్ట్ కేన్సర్, గర్భకోశ కేన్సర్లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దేశంలో ప్రతి ఏడాది 1.50 లక్షల కేసులు నమోదు కాగా.. అందులో 50 నుంచి 80 మంది మరణాలు సంభవిస్తున్నాయన్నారు. తొలి దశలోనే కేన్సర్ వ్యాధిని గుర్తిస్తే చిన్ని చికిత్సలతో నిర్మూలించవచ్చునన్నారు.

ప్రజల దాహార్తి తీర్చడమే సంస్థ లక్ష్యం

వేంపల్లి : ప్రజల దాహార్తి తీర్చడమే క్రిష్టియన్ లైన్ చైతన్య మహిళా మండలి సంస్థ లక్ష్యమని ఆ మహిళా మండలి అధ్యక్షురాలు రామాంజనమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కత్తులూరు పంచాయతీ పరిధిలోని తాటిమాకులపల్లె ఎస్సీ కాలనీలో ఆ సంస్థ ద్వారా ఉచితంగా మంచినీటి బోరును వేశారు. బోరింగ్‌ను ఏర్పాటు చేసి గ్రామ సర్పంచ్ చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు నాగన్న, గ్రామ సర్పంచ్ పంగా పావణి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

వల్లూరు : అధికారులు సమష్టిగా పని చేసి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం వివిధ శాఖలపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా శాఖలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు పూర్తిస్థాయిలో కృషిచేయాలన్నారు. ఎంపీడీఓ జుబేద, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఈఓపీఆర్డీ ప్రసాద్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్‌లు తప్పనిసరి

పులివెందుల రూరల్ : ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక ఎంవీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆటోలలో అధిక లోడుతో ప్రయాణీకులు తీసుకెళ్లితే చర్య లు తీసుకంటామన్నారు. ముఖ్యంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లింగాల : స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాంకేతిక కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

9న వాలీబాల్ పోటీలు

కమలాపురం : స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 9వ తేదీన వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 9వ తేదీ 9గంటల లోపు 91605 31136, 95509 21600య నెంబర్లకు సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన అందులో పేర్కొన్నారు.

గ్రామంలో ఆదర్శవంతమైన సేవలు అందించండి



మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి

వేముల : గ్రామంలో ఆదర్శవంతమైన సేవలు అందించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలంలోని పెద్దజూటూరు పంచాయతీ పరిధిలోని ఎద్దులయేనే గ్రామంలో శుక్రవారం పులివెందుల ఫుడ్అండ్‌సైన్స్ కళాశాల విద్యార్థులు వారం రోజుల పాటు జాతీయ సేవా పథంలో భాగంగా ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలలో విద్యార్థులు ప్రజలను చైతన్య పరిచేలా ఉండాలన్నారు. ఆహార పదార్థాలలో కల్తీ గుర్తించడం, విలువలపై అవగాహన, మెడికల్ క్యాంపు, వెటర్నరీ క్యాంపులు, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ, వీధులలో చెత్తా చెదారం తొలగించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆసోసియేట్ డీన్ ఎం.ఎస్.బేగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ ఏడు కొండలు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జయమ్మ, కళాశాల వలంటీర్లు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఏపీజీబీ అధిక వడ్డీ


మాట్లాడుతున్న ఏపీజీబీ మేనేజర్ చంద్రశేఖరగౌడ్

వేముల : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మిగిలిన బ్యాంక్‌లకంటే అధిక వడ్డీ ఇస్తోందని ఆ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖరగౌడ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్ధంరెడ్డిపల్లె గ్రామంలో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాల ద్వారా రెగ్యులర్‌గా లావాదేవీలు నిర్వహించుకోవాలన్నారు. డిజిటల్ లావాదేవీలలో భాగంగా ఆన్‌లైన్ అకౌంట్ ఓపెనింగ్, ఆన్‌లైన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఏటీఎం రూపే కార్డులు, మిస్డ్‌కాల్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పాస్‌వర్డ్ సీక్రెట్‌గా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పీఎం జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర అంశాలపై కళాజాత బృందం ద్వారా మ్యాజిక్ షో నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, పొదుపు గ్రూపు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల : పులివెందుల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆమె తెలుపుతూ బ్రాహ్మణపల్లె, నారేపల్లె, నగరిగుట్ట, వెంకటాపురం, పాల్‌రెడ్డి ఫంక్షన్ హాలు, బొజ్జాయిపల్లె, సుంకేసుల, మీదిపెంట్ల, నారేపల్లె, వేల్పుల-1, గొందిపల్లె, కర్ణపాపాయపల్లె గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు, శేషన్నగారిపల్లె మినీ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ దరఖాస్తులను ఈనెల 11వ తేదీ సాయంత్రం 5గంటలలోపు సీడీపీఓ కార్యాలయంలో అందించాలన్నారు.

వల్లూరు : కడప రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వల్లూరు, చింతకొమ్మదిన్నె, చెన్నూరు, పెండ్లిమర్రి మండలాల్లో ఖాళీగా వున్న అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు, మిని అంగన్ వాడీ కార్యకర్త పోస్టులకు ఈనెల 11వ తేదీ లోపు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లూరు మండలంలో పెద్దలేబాక అరుంధతి వాడ(ఓహెచ్), అంగన్‌వాడీ కార్యకర్త, చిన్నపుత్త (బీసీ-సీ), కుముద్‌బెన్ జోసినగర్(ఎస్టీ), చిన్ననాగిరెడ్డిపల్లె(ఓసీ), బీచువారిపల్లె దళితవాడ(ఎస్సీ). అంగన్‌వాడీ సహాయకుల పోస్టులు ఖాళీగా వున్నాయి. అలాగే పెండ్లిమర్రి మండలంలో రామచంద్రాపురం (ఓసీ), వేలూరుపాడు(ఎస్టీ), నంది మండలం మెయిన్(ఓసీ ఈడబ్ల్యూఎస్), అంగన్‌వాడీ సహాయకుల పోస్టులు ఖాళీగా వున్నాయి. అలాగే చింతకొమ్మదిన్నె మండలంలో ఏఎల్ కాలనీ (ఎస్టీ), ఇందిరానగర్-1(బీసీ-ఈ) అంగన్ వాడీ కార్యకర్త పోస్టులు. బోడెద్దులపల్లె (బీసీ -ఈ), బాబానగర్ (ఓసీ), అంగడివీధి-1(బీసీ -ఈ), సీకే దిన్నె బీసీ కాలనీ(బీసీ -ఏ), ఇందిరానగర్-1(బీసీ-బీ), బలిజపల్లె ఎస్టీ కాలనీ(ఎస్టీ) అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు. ఆర్ఎస్‌వైకాలనీ(ఎస్టీ) మినీ అంగన్ వాడీ కార్యకర్త పోస్టులు ఖాళీగా వున్నాయని తెలిపారు. అలాగే చెన్నూరు మండలంలో కనపర్తి(ఎస్టీ), జంగంరెడ్డిపల్లె(బీసీ-డీ), సీబుద్దాయపల్లె(ఈడబ్ల్యూఎస్) అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు ఖాళీగా వున్నాయని తెలిపారు.

కమలాపురం : కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న వర్కర్, హెల్పర్‌ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ సుజామణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె అందులో పేర్కొన్నారు. కేజీవీ పల్లె-ఎర్రగుంట్ల-వర్కర్(ఎస్సీ), అంకిరెడ్డిపల్లె-వీఎన్‌పల్లె-వర్కర్(ఎస్టీ), కమలాపురం 11వ వార్డు వర్కర్ (వీహెచ్/ఓహెచ్), కమలాపురం-15 వ వార్డు వర్కర్(ఓసీ), అప్పారావుపల్లె-కమలాపురం-హెల్పర్(ఎస్సీ), నసంతపురం-కమలాపురం-హెల్పర్(బీసీ-డీ), పెద్దచెప్పలి-1, కమలాపురం-హెల్పర్(ఓసీ), పాయసంపల్లె-వీఎన్‌పల్లె-హెల్పర్(ఓసీ), ఆర్అండ్ఆర్ కాలనీ, వీఎన్‌పల్లె-హెల్పర్(బీసీ-ఎ), మహాత్మా నగర్ 1, ఎర్రగుంట్ల-హెల్పర్(ఈడబ్ల్యూఎస్), రాణివనం, ఎర్రగుంట్ల-హెల్పర్(వీహెచ్/ఓహెచ్) స్థానాల భర్తీకి రోస్టర్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆమె తెలిపారు.

ముద్దనూరు : ముద్దనూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ముద్దనూరు, కొండాపురం, మైలవరం మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా వున్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక సీడీపీవో ముంతాజ్‌బేగం శుక్రవారం తెలిపారు. పోస్టు ఖాళీల వివరాలు ఇలా వున్నాయి.కొండాపురం మండలంలో వెంకయ్య కాల్వలో కార్యకర్త(ఓసీ), దత్తాపురం-1లో కార్యకర్త(ఓసీ), కె.బొమ్మేపల్లె(బీసీ-సీ), లావనూరులో అంగన్‌వాడీ సహాయకురాలు(బీసీ), ఏటూరులో సహాయకురాలు (ఎస్టీ), ముద్దనూరు మండలంలో చిన్నదుద్యాలలో సహాయకురాలు(ఎస్టీ), ముద్దనూరు-1లో సహాయకురాలు(బీసీ-బీ), మైలవరం మండలంలో రామచంద్రాయపల్లెలో సహాయకురాలు(ఎస్సీ), మైలవరంలో సహాయకురాలు(బీసీ-సీ), జంగాలపల్లెలో సహాయకురాలు(మైనర్ లోకోమోటర్) పోస్టులు ఖాళీగా వున్నాయి. జనవరి నెల11 వ తేదీ సాయంత్రం 5గంటలలోపు ముద్దనూరు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సీడీపీవో తెలిపారు.

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు, పెద్దముడియం, రాజుపాలెం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాళ్ల పోస్ట్‌లకు దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు జమ్మలమడుగు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి రాజేశ్వరిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆమె తెలిపారు.

ఐసీడీఎస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

కమలాపురం : అవినీతికి పాల్పడుతున్న కమలాపురం ఐసీడీఎస్ అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగాఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్ల నియామకం కోసం ఆన్‌లైన్ ద్వారా నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ కమలాపురం ఐసీడీఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా పెద్ద మొత్తంలో నగదు మాట్లాడుకొని వారికి అనుకూలంగా వచ్చే విధంగా రోస్టర్ పాయింట్లు తయారు చేసుకున్నారని ఆరోపించారు. కమలాపురం 11వ వార్డు అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు రోస్టర్‌లో బీసీ-డి కేటగిరి వచ్చిందన్నారు. అయితే ఎర్రగుంట్ల నుంచి 11వ వార్డుకు ఒక కార్యకర్తను ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని రూ.1.5 లక్షలకు బేరం కుదుర్చుకున్నారని, అయితే తిరిగి ఇపుడు వీహెచ్/ఓహెచ్ రోస్టర్‌గా మార్చి ఈ నోటిఫికేషన్‌లో దరఖాస్తులు రాకుండా అడ్డుకోవడానికే ఇలా రోస్టర్ మార్చారని ఆయన అన్నారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఐసీడీఎస్ అధికారులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

వేంపల్లె : ఈనెల 21, 22వ తేదీలలో రాయచోటి-పులివెందుల బైపాస్ రోడ్డు(కడపలో)ని జయగార్డెన్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో జేవీవీ గౌరవాధ్యక్షుడు చక్రపాణిరెడ్డి, జిల్లా నాయకులు కలిసి చెకుముకి పోస్టర్లను విడుదల చేశారు.

ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎర్రగుంట్ల : ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దగ్గరకు రావని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా నిడుజివ్వి గ్రామంలో నీరునిల్వ ఉన్న చోట రసాయన ద్రావణంతో పిచికారి చేయించారు. వారానికి ఒక్కసారి తొట్లు, బానలు, కుండలు శుభ్రంగా ఉంచుకో వాలని స్థానిక ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఎంపీపీ మూలె లక్ష్మీదేవిని కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో మాలేరియా అధికారి మనోరమ, మెడికల్ అధికారి డాక్టర్ చరిత, ఎంఎంఓ వెంకటరెడ్డి, మాలేరియ సబ్ యూనిట్ అధికారి నాగలక్ష్మీరెడ్డి, ఏపీడమిక్ ఇన్‌చార్జి ప్రసాద్ ఎఎస్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

గజ వస్త్రాలంకరణలో వాసవీమాత

వేంపల్లె : పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి ధనుర్మాస పూజలలో భాగంగా మూడవ శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు వాసవీమాతకు గజ వస్త్రాలంకరణ చేశారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వి.రాజారావు తెలిపారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తగ్రూపు తెలుసుకోవాలి

పులివెందుల టౌన్ : ప్రతి ఒక్కరూ తమ రక్తగ్రూపు వివరాలను తెలుసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి, మదర్ థెరిస్సా క్లినికల్ ల్యాబ్, పట్టణ ప్రాథమిక వైద్యశాలల ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాజు, ల్యాబ్ టెక్నిషియన్స ఉరేష్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మహమ్మద్ రఫీ, కళాశాల అధ్యాపకులు బాలనారాయణ, సాయిలీల, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

విశేష అలంకారంలో సత్యదేవుడు


శ్రీ సోమసుందరేశ్వరస్వామి, అమ్మవారు


ఏకాదశ రుద్ర అన్నాభిషేకం

కడప సెవెన్‌రోడ్స్ : నగరంలోని గడ్డిబజారులోగల బాలాజీ దేవాలయంలోని శ్రీ లక్ష్మి సత్యనారాయణ స్వామికి ధనుర్మాసం, పుష్యశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని విశేష నవకలశ స్నపన తిరుమంజనం అలంకారం చేశారు. ఉదయం 7 నుంచి సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

లలితా సహస్ర నామార్చన

శ్రీ సోమసుందరేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి శ్రీ కామకోటి కళాంబదేవి అమ్మవారికి లలితా సహస్ర నామార్చన, శ్రీ సోమసుందరేశ్వరస్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్ర అన్నాభిషేకం నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

అవ్వా తాతల ఆనందమే సీఎంకు సంతోషం

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : అవ్వా తాతలు ఆనందంగా ఉండటమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంతోషం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో ఎంపీడీఓ శేషాచలపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 239 మంది లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఎంత నగదు ఇచ్చినా తక్కువేనని సీఎం భావన అని, అందుకే సీఎంగా తొలి సంతకం పింఛన్ల పంపిణీపై చేశారన్నారు. ఈనెల నుంచి రూ.2750 ఇస్తున్నారని, వచ్చే సంవత్సరం రూ.3 వేలు చేస్తారన్నారు. మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు 98.6 శాతం నెరవేర్చారన్నారు. 2014లో చంద్రబాబు వేల హామిలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. మహానేత పేరు చెబితే 108, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. అలాగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు చెబితే అమ్మఒడి, నాడు-నేడు, వసతి దీవెన, విద్యా దీవెన, గోరుముద్ద, సచివాలయాలు, ఆర్‌బీకేలు,హెల్త్ క్లినిక్‌లు గుర్తుకొస్తాయన్నారు. చంద్రబాబు పేరు చెబితే కరువు మాత్రమే గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. బాబు హయాంలో పింఛన్లకు నెలకు రూ.400 కోట్లు వెచ్చిస్తే ప్రస్తుతం సీఎం రూ.1800 కోట్లు వెచ్చిస్తున్నారన్నారు. అలాంటి సీఎంను మ నం ఆశీర్వదించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఉద్యాన సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పుల్లారెడ్డి, ఎంపీపీ భారతి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మేరీ మాట్లాడుతూ పైసా లంచం లేకుండా, అర్హతే ప్రామాణికంగా పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రాజుపాళెం సుబ్బారెడ్డి, రాష్ట్ర మైనార్టీ విజిలెన్స్ కమిషన్ మెంబర్ హిదాయతుల్లా, మండల వైస్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, లక్ష్మీ నారాయణరెడ్డి, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట

ముఖ్యమంత్రి వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం వారు స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో రూ.80లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకు ముందు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జనరల్ వార్డు, ఓపీ తదితర అన్ని గదులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యమే పరమావధిగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

కమలాపురం : ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని అక్కంపేట, మీరాపురం, కుప్పారువారిపల్లెతో పాటు పట్టణంలోని 10, 11వ వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో రూ.3.35 లక్షల కోట్లు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మధు సూధన్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, హిదాయత్, గఫార్, ఇస్మాయిల్, జావీద్, ఖాజా హుసేన్, నిఖిల్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

శుద్ధి నీరు అందించడమే లక్ష్యం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుద్ధినీరు అందించడమే లక్ష్యంగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని కుప్పారువారిపల్లె సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయం వద్ద ఏపీఎంఐడీసీ సహకారంతో రూ. 6.5లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. సమీప ప్రజలు ఈ శుద్ధి నీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఏపీఎంఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.